# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 350 పేజీలు - 6 శనివారం 09 నవంబర్ 2024


## 'సరస్వతీ పవర్' కేసు.. జగన్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 8 :** హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌లో సరస్వతీ పవర్ కేసుకు సంబంధించి జగన్ పిటిషన్‌పై విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయడానికి విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది సమయం కోరారు. విచారణను ఎన్‌సీఎల్‌టీ డిసెంబర్ 13వ తేదీకి వాయిదా వేసింది. సరస్వతీ పవర్ కంపెనీలో షేర్ల బదిలీపై జగన్ ఎన్‌సీఎల్‌టీలో ఇటీవల పిటిషన్ వేశారు. తనకు తెలియకుండా తల్లి, సోదరి అక్రమంగా షేర్లు బదిలీ చేసుకున్నారని అందులో పేర్కొన్నారు. విజయమ్మ, షర్మిల, జనార్దన్‌రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు. షేర్ల బదిలీ ఫారాలు, ఇతర డాక్యుమెంట్లు ఏమీ సమర్పించకుండానే తమ పేర్ల మీదకు మార్చుకున్నారని జగన్ చెప్పారు. జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీ పేరిట షేర్లు కొనసాగేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. 51.01 శాతం షేర్లను యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



- టిటిడి తరహాలో యాదగిరిగుట్ట బోర్డు
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ
- స్వామిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

# ఇక యాదాద్రి కాదు..
# యాదగిరి గుట్టనే

**తొలి అక్షరం/యాదగిరిగుట్ట,నవంబర్8:** ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై

వివరాలు 2లో




## కాంగ్రెస్‌ను దేశం పూర్తిగా
# తిరస్కరించింది

- మహా ప్రచారంలో ప్రధాని మోడీ

**తొలి అక్షరం/నాసిక్,నవంబర్8:** కాంగ్రెస్ పార్టీని యావత్ దేశం పూర్తిగా తిరస్కరించిందని ప్రధాని మోడీ మరోమారు ఘాటుగా విమర్శించారు. అందుకు ఆ పార్టీ చర్యలే కారణమని మోడీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ ఇప్పుడు ఆల్ ఇండియా కాంగ్రెస్ కాదన్న మోదీ.. పరాన్నజీవి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. ఊత కర్రల సాయంతోనే మనుగడ సాగిస్తోందని విమర్శించారు. శుక్రవారం నాసిక్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగించారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్.. ఇలా ఏ రాష్ట్రంలో చూసినా కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై ఆధారపడే పోటీచేసే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు ఉన్న చోట కుంభకోణాలేనంటూ విరుచుకుపడ్డారు. ఈ పార్టీలేవీ రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను సైతం పట్టించుకోవన్నారు. కేవలం షో చేయడానికే కాంగ్రెస్ నేతలు రాజ్యాంగం పుస్తకాన్ని జేబుల్లో పెట్టుకొని తిరుగుతుంటారని ఎద్దేవా చేశారు. తన నాయకత్వంలో ఏర్పాటైన ఎన్డీయే ప్రభుత్వ హయాంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించామన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామన్న మోదీ.. తద్వారా 'ఒకే దేశం-ఒకే రాజ్యాంగం' స్ఫూర్తి వాస్తవిక రూపం దాల్చిందని తెలిపారు.

## సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ
# శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 8 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధాని మోదీ పోస్టుకు సీఎం రేవంత్ స్పందించారు. మీ విషెస్‌కు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కాగా, ముఖ్యమంత్రిగా తొలి పుట్టినరోజును జరుపుకుంటున్న రేవంత్ రెడ్డి మరికాసేపట్లో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకోనున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడుతారు. మూసీ పునరుజ్జీవ యాత్రను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు.

## సీఎం స్థాయిని దిగజారుతున్న
# రేవంత్‌రెడ్డి

- తనను అరెస్టు చేయాలని శతవిధాలుగా ప్రయత్నాలు
- మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం శైలి : ● మాజీ మంత్రి కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 8 :** సీఎం రేవంత్‌రెడ్డి తనను అరెస్ట్ చేయించేందుకు ఉవ్విళ్లూరుతున్నాడని విమర్శించారు. మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం వ్యవహార శైలి ఉందని అన్నారు. ఈ విషయమై ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'దమ్ముందా..?' అంటూ పలు ప్రశ్నలు వేశారు. 'మేఘా కృష్ణారెడ్డిని సుంకిశాల ఘటనలో బ్లాక్ లిస్ట్ చేసే దమ్ముందా..?' అని ప్రశ్నించారు. 'మేఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా..?' అని ఎక్స్ వేదికగా క్వశ్చన్ చేశారు. 'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్టిండియా కంపెనీని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి తీసివేయడానికి..? దమ్ముందా లేదా..?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యి ఉండి మేఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ లోపాల గురించి ప్రశ్నించే శక్తి రావడానికి మీకింకా ఎంత సమయం పడుతుంది..?' అని కేటీఆర్ ఆంగ్లంలో ప్రశ్న వేశారు. 'తెలంగాణకు తొలి ప్రాధాన్యం అనే ఆలోచన రావడానికి మీకు ఇంకా

వివరాలు 2లో

## బీజేపీ తీరుతో దేశం
# సర్వనాశనం

- రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు



2లో

## సబ్ కమిటీలు చురుకుగా
# పని చేయాలి

- మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



2లో

## ములాకత్ రాజకీయాలతో
# రేవంత్ బిజీ

**కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్**



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 8 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్

వివరాలు 2లో

## ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ

**- విచారణ 11కు వాయిదా వేసిన కోర్టు**

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్8: తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అనంతరం కేసు విచారణను 11వ తేదీకి వాయిదా వేశారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11కి వాయిదా వేసింది.

## జస్టిస్ చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

**- 10న పదవీ విరమణ చేయనున్న చీఫ్ జస్టిస్**

తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్8: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపటి నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు.మరోవైపు సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇదివరకే వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.

## ప్రజావాణికి మొత్తం 471 దరఖాస్తులు

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్8: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 471 దరఖాస్తులు అందాయి. బిసి వెల్ఫేర్ శాఖకు సంబంధించి 156, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 87, విద్యుత్ శాఖ కు సంబంధించి 75, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 50 ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 04, ఇతర శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## మార్చురిలో మృతదేహంపై బంగారం చోరీ

తొలి అక్షరం/జోగులాంబ గద్వాల,నవంబర్8: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో దారుణం చోటు చేసుకుంది. మార్చురీలో మృతదేహంపై ఉన్న బంగారం చోరీకి గురైంది. గోనుపాడు దగ్గర రోడ్డు ప్రమాదంలో మెరిసా అనే మహిళ మృతి చెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు దవాఖానలోని మార్చురీలో ఉంచారు. అయితే మృతదేహాన్ని భద్రపరిచే సమయంలో ఉన్న నగలు తర్వాత కనిపించలేదు. మృతురాలి ఒంటిపై ఉన్న తులం బంగారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దవాఖాన సిబ్బందిపై వారు అనుమానం వ్యక్తం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీఎం స్థాయిని దిగజారుతున్న రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ని రోజులు కావాలి..?' అని నిలదీశారు. ఈ పోస్టుతోపాటు 'సుంకిశాల ఘటనలో కాంట్రాక్టర్‌పై చర్యలేవీ' అనే శీర్షికతో ప్రచురితమైన పత్రికా క్లిప్పింగ్‌ను కేటీఆర్ జత చేశారు.

## తెలంగాణలో బిసి కులగణన

**- నేటి నుంచి ఇంటింటి సర్వే**

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్8: తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన 9వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. నేటినుంచి ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరిస్తారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందు కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎలాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని, అన్ని కులాలు, ఆర్థిక స్థితిగతలపై సర్వే నిర్వహిస్తాం. ఈ సర్వే ద్వారా సంపదను అన్ని వర్గాలకు జనాభా దమాషా ప్రకారం ఎలా పంచాలన్న దానిపై ప్రణాళికలు తయారు చేస్తాం. సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు పునాదిగా తెలంగాణ మారబోతుందని భట్టి తెలిపారు.

# ఇక యాదాద్రి కాదు..యాదగిరి గుట్టనే

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

**● రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు**



తొలి అక్షరం/సిమ్లా, నవంబర్ 8 : కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తీరువల్ల దేశం సర్వనాశనం అయ్యిందన్నారు. మణిపూర్ గురించి చెప్పాలంటే మణిపూర్‌ను వాళ్లు (బీజేపీ) పూర్తిగా తగులబెట్టారని విమర్శించారు. ఇప్పటికీ మణిపూర్ పాలకులు బీజేపీని తగులబెడుతూనే ఉన్నారని మండిపడ్డారు. మణిపూర్‌లో రోజుల తరబడి హింస చెలరేగినా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. కనీసం దేశ ప్రధాన మంత్రి కూడా మణిపూర్‌ను సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ప్రధాని మణిపూర్‌కు వెళ్లడం లేదంటే.. మణిపూర్ అంత దుస్థితిలో మరో రాష్ట్రం లేదని బీజేపీ ఒప్పుకున్నట్లేనని రాహుల్ అన్నారు.బీజేపీ వ్యవహారశైలివల్లే మణిపూర్ కొన్ని నెలలపాటు నిప్పుల కొలిమిలా రగిలిపోయిందని అన్నారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ సిమ్‌దెగాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. జార?ండ్‌లో ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

## సబ్ కమిటీలు చురుకుగా పని చేయాలి

**- మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**

తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 8: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గొడుగు కింద కొనసాగే జర్నలిస్టుల ఆరోగ్య, ఇళ్ల స్థలాల, మహిళా సంక్షేమ, దాడుల వ్యతిరేక, సోషల్ అండ్ డిజిటల్ మీడియా, గ్రామీణ విలేకరుల సంక్షేమ, భావ స్వేచ్ఛ మేగజైన్ సబ్ కమిటీలు అంకితభావంతో చురుకుగా పనిచేయాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ , ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ అధ్యక్షులు, టీయూడబ్ల్యూజే సలహాదారు కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కమిటీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, యూనియన్ పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లుగా ఆరోగ్య కమిటీ సంతృప్తికరమైన సేవలందిస్తుందని ఆయన కితాబు ఇచ్చారు. జర్నలిస్టులకు ఆరోగ్య పథకం రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఆ పథకం ప్రవేశపెట్టేంత వరకు నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టులు ఆరోగ్య సేవలు పొందాలని ఆయన తెలిపారు. అలాగే ఏ సొసైటీల్లో లేకుండా, ఇళ్ల స్థలాలకు నోచుకోని జర్నలిస్టుల సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు హౌసింగ్ కమిటీ కృషి చేయాలన్నారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు దాడుల వ్యతిక కమిటీ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. వృత్తిలో మహిళలు అనుభవిస్తున్న ప్రత్యేక సమస్యలను వెలికి తీసేందుకు మహిళా



కమిటీ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ఆరోగ్య కమిటీ సలహాదారు డాక్టర్ ధనుంజేయ, కన్వీనర్ ఏ.రాజేష్, హౌసింగ్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, మహిళా కమిటీ కన్వీనర్ పి.స్వరూప, గ్రామీణ విలేకరుల కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ లతో పాటు ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌కు మతి భ్రమించింది:మంత్రి పొంగులేటి

**అందుకే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు**

తొలి అక్షరం/ఖమ్మం,నవంబర్8: పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని.. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందిచాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్లలో ఒక్క రూపాయి వర్క్ రాఘవ కన్స్ట్రక్షన్స్‌కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టమని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ , దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించాయన్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభుత్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు.. అంత అమాయకంగా ఇక్కడ ఎవ్వరు లేరని.. తనతో సహా చట్టం విషయంలో ఎవరికి చుట్టాలు ఉండరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు పెట్టని విధంగా.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు కోసం రూ.72 వేల కోట్ల బ్జడెట్ పెట్టామని గుర్తు చేశారు. గత పదేళ్ల రాచరిక పరిపాలన చేసిన పెద్దలు.. అది పీకు తాం, ఇది పీకుతాం ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటు ప్రగల్భాలు పలుకుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కక్ష్య పూరిత రాజకీయాలు చేయమని చెప్పారు. రాష్ట్రంలో ఏ



రైతుకు ఇబ్బంది లేకుండా పంట మొత్తం కోనుగోలు చేయడంలో ప్రభుత్వం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయబోదని అన్నారు. గత పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ చేయలేనిది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేస్తే ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజీ

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేడు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రిడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. " కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్‌కు రాజ్‌భవన్ అంటే గౌరవం లేదు. కేటీఆర్ ఆయనకి ఆయనే మలేసియా పారిపోయాడు అని ప్రచారం చేసుకున్నాడు. నీవు మలేషియా పారిపోయావ్ అనేది ఎంత నిజమో... రాజ్‌భవన్ వేదికగా నీ మీద కుట్ర జరిగింది అనేది అంతే నిజం అయ్యి ఉండొచ్చు. బీజేపీలోకి హరీష్ రావు వస్తానంటే తీసుకోవడం ... నా ఒక్కడి నిర్ణయం కాదు. మాది ఏక్ నిరంజన్ పార్టీ కాదు ... పార్టీలో అంతా కలిసి నిర్ణయం తీసుకోవాలి" అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

## నిరుద్యోగులపై సైబర్ నేరగాళ్ల వల

**- ఉద్యోగాల పేరుతో భారీగా వసూళ్లు - కంబోడియా తరలించి సైబర్ నేరాల ఉచ్చులోకి దింపేపని**

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్8: తెలంగాణలో సైబర్ క్రైమ్ నేరాల కోసం ఓ ముఠా నిరుద్యోగులకు వల వేసి కంబోడియా తరలిస్తుంది. కంబోడియాలో ఉద్యోగాల పేరిట చేర్చుకున్న తర్వాత వారిని బలవంతంగా సైబర్ క్రైమ్ నేరాలు చేయాలని బలవంతం చేస్తారు. ఈ క్రమంలోనే ఓ బాధితుడు చిక్కుకోగా అతడి నుండి అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సిరిసిల్లకు చెందిన ఓ యువకుడిని ఉద్యోగం పేరిట ఆ ముఠా కంబోడియా పంపింది. కంబోడియా చేరుకోగానే చైనాకు చెందిన సైబర్ క్రైమ్ ముఠాలకు యువకుడిని అప్పజెప్పారు. ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, వీసాఫీజు అంటూ కంబోడియాకు పంపేముందు ఆ ముఠా యువకుడి నుండి లక్ష నలభై వేలు వసూలు చేసింది. అయితే, కంబోడియా చేరుకోగానే యువకుడి వద్ద పాస్ పోర్టును లాక్కుని సైబర్ నేరాలు చేయాలంటూ ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆ బాధిత యువకుడు తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. సిరిసిల్లకు చెందిన యువకుడి తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు యూపీకి చెందిన సదకత్ ఖాన్ ను అరెస్ట్ చేశారు. ఈ ముఠా బారిన సుమారు 500 నుండి 600 మంది చిక్కుకున్నట్లు సమాచారం.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్




**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 08:** దంతాలపల్లి మండలంలోని రామానుజపురం, పెద్దముప్పరం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ వైస్ చైర్మన్ భట్టు నాయక్,PACS చైర్మన్ రాము గౌడ్,తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు, మండల వ్యవసాయ అధికారి వాహిని,దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్, దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్నా, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదు లింగారెడ్డి, సీనియర్ నాయకులు గురుపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పొన్నోటి బాలాజీ,యువజన నాయకులు,కొడుపుగంటి హరికృష్ణ,అనపర్తి వీరన్న,సంపత్, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ



**తొలి అక్షరం/గణపురం,08:** జయశంకర్ భూపాలపల్లి మత్స్యశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు మండల కేంద్రం, బసవరాజుపల్లి, కొండాపూర్, కర్కపల్లి, ధర్మరావుపేట, చెల్పూర్ సంఘాలకు 8 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ చాడ కృష్ణస్వామి ముదిరాజ్, మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య, మత్స్య శాఖ చైర్మన్ లు మల్లవేని రాజు నీరటి రాజమల్లు కట్ల మల్లయ్య ఆకుల రాజయ్య గణపురం మాజీ చైర్మన్ మునిగాల రమేష్ కొంతం గణపతి సమ్మెట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**తొలి అక్షరం/గణపురం,08:** మండలంలోని అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన వంగ రాజు మమత కూతురు నవ్య శ్రీ నూతన పుష్పాలంకరణ వేడుకకు శుక్రవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ పోలసాని లక్ష్మీ నరసింహా రావు , మాజీ సర్పంచ్ ఐలోని శశిరేఖ రామచంద్రా రెడ్డి , మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, గ్రామ కమిటి అద్యక్షులు ఎల్లవేణి భద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య, పిల్లి రాజయ్య, ముక్కెర సాంబయ్య పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ఆదేశాలతో కార్తీక పౌర్ణమి జాతరకు వెళ్లే రహదారి మరమ్మతులు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,నవంబర్ 8:** తిరుమలాయ పాలెం మండలం పరిధిలోని జల్లేపల్లి గ్రామం శివారు నల్లబొడ్డు నుంచి గునిగుట్ట వెంకటేశ్వర దేవస్థానం వరకు రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు దారిలో పెద్ద పెద్ద గుంటలు ఉండి అటు వాహనాలకు ఇటు ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు పోట్ల కిరణ్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి స్పందించి వెంటనే పనులు కార్తీక పౌర్ణమి జాతర నాటికి పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించగా శుక్రవారం పనులను ప్రారంభించారు మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ మేకల సైదులు తురక వేణు పోట్ల ఉపేందర్ పోట్ల నాగేశ్వరావు తేజ వత్ ఉపేందర్ అన్నపర్తి ఎల్లయ్య ఇడ్ల రవి పాల్గొన్నారు.



# యాచకులకు దుప్పట్లు పంపిణీ

- నిరుపేదల జీవితాలో వెలుగు కిరణం సీఎం రేవంత్ రెడ్డి,పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బనిశెట్టి విజయ
- పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థను అభినందించిన డాక్టర్ ఏకాంతం





**తొలి అక్షరం/కేసముద్రం,నవంబర్ 8:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 4 గంటలకు చలితో పనుకుతున్న, రైల్వే స్టేషన్ ,వ్యవసాయ మార్కెట్, అంబేద్కర్ సెంటర్ల , లలోని యాచకులకు, పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేష్ లు యాచకులకు దుప్పట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు వారు తెలిపారు, రాష్ట్రంలో నిరుపేదలకు మహిళలకు రైతు కుటుంబాలకు నిరుద్యోగులకు అండగా ఉంటూ వారి చీకటి జీవితంలో వెలుగులు నింపుతు పెద్దన్నయ్య ప్రతి కుటుంబానికి తోడుంటున్న రేవంత్ రెడ్డి అన్నకు గారు దీర్ఘాయుష్ తొ జీవించాలని అలాగే మరెన్నో ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని డాక్టర్ ఉప్పుల ఏకాంతం,బనిశెట్టి విజయ వెంకటేష్ లను అభినందించారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మిమ్మల్ని ఆ దేవుడు దీవించాలని ఇంకా ఎక్కువ ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమానికి సర్వర్ పాల్గొన గా స్థానిక నూతన సీయోను మందిరం చర్చిలో తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబం కోసం మంత్రులు ఎమ్మెల్యేలు పాలన యంత్రాంగాన్ని మేలు లతో ఆ దేవుడు దీవించి తోడుండాలని పాస్టర్ పుల్లెంల శ్రీధర్ తో ప్రార్థన చేయించారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/గణపురం,08:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన మహోత్సవ వేడుకలు పెద్ద ఎత్తున గణపురం గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తరువాత అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. రైతు రుణమాఫీ ,మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ ,అన్ని గురుకుల పాఠశాలలో 40 మెస్ చార్జీలు పెంచి విద్యా వ్యవస్థలో సముల మార్పులు తీసుకొచ్చే విధంగా 1100 కోట్ల తో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, టీచర్ నియామకాలు , వీసీల నియామకాలు చేపట్టి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో విద్యా ,వైద్య, ఉపాధి అవకాశాలు పై శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి అని కొనిఆడారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చోటే మియా జిల్లా నాయకులు బోనాల రాజమౌళి భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య ఎస్సీ భాగం మండల అధ్యక్షులు ఎల్ల స్వామి మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి శివ శంకర్ గౌడ్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పల శ్రీనివాస్ యూత్ నాయకులు పోశాల మహేష్ గౌడ్ సన్నీ గౌడ్ ముదిరాజ్ జిల్లా నాయకులు బోయిని సాంబయ్య సీనియర్ నాయ కులు గుర్రం తిరుపతి సుధీర్ మైనార్టీ నాయకులు ఎస్కే జానీ యువజన నాయకులు దుడపక పున్నం సీనియర్ నాయకులు కుమార్ రామగిరి సంపత్ రఘుపతి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చర్చలకు పిలిచి బెదిరించిన ప్రెస్ క్లబ్ సభ్యులపై చర్య తీసుకోవాలి

- జర్నలిస్ట్ అంటే కుటుంబ వారసత్వ వ్యవస్థనా?
- కనీసం పౌరుడిగా నైనా ప్రెస్‌క్లబ్‌ను సందర్శించే హక్కు లేదా?
- మితిమీరుతున్న కొందరి సీనియర్ జర్నలిస్టుల ఆగడాలు
- డీజేఎఫ్ ఆధ్వర్యంలో హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- (డి జె ఎఫ్)వరంగల్ జిల్లా సంఘం






**తొలిఅక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ,నవంబర్ 8 :** 1969 తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశానికి హాజరు కావాలని వరంగల్ జిల్లా ఎన్ ఎస్ టీ వీ రిపోర్టర్ పుప్పాల శ్రీనివాస్‌ను ఆహ్వానించిగా యాజమాన్యం ఆదేశాల మేరకు వెళ్లిన రిపోర్టర్‌ను అక్కడి ప్రెస్‌క్లబ్ కోశాధికారి దారుణంగా అవమానించి అవహేళన చేశారు. బుధవారం రోజు వరంగల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి, కొంతమంది సభ్యులు ఎన్ ఎస్ టీ వీ రిపోర్టర్ పుప్పాల శ్రీనివాస్‌ని చర్చలకు రమ్మని ఫోన్ చేసి పిలిచి నానా హంగామా చేసి నఖిలీ జర్నలిస్ట్‌లంటూ,గేటుకు తాళం వేసి, భయభ్రాంతులకు గురిచేసి పైశాచిక ఆనందాన్ని పొందారు. ఈ విషయంపై ప్రెస్ క్లబ్ కోశాధికారిపై మరుసటి రోజు చర్చలకు రమ్మని పిలిచి భయభ్రాంతులకు గురిచేసిన వారి సభ్యులపై సుబేదారి పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు బాధిత జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు.డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘం సభ్యులు మాట్లాడుతూ బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెస్ క్లబ్‌పై అన్ని సంఘాలకు హక్కు ఉంటుందని దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు. ఇక మీదట నకిలీ జర్నలిస్టులని తప్పుడు ప్రచారాలు చేసేవారిపై తగిన గుణపాఠం చెబుతామన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ పాఠశాలలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

- వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్





**తొలి అక్షరం/దంతాలపల్లి, నవంబర్ 08:** దంతాలపల్లి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ(బాలురు) పాఠశాలలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ అనంతరం పిల్లలతో కేక్ కటింగ్ చేసిన తరువాత పాఠశాల వివరాలు అడిగి రాబోయే రోజుల్లో ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని తెలియజేయండం జరిగింది ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ వైస్ చైర్మన్ భట్టు నాయక్,PACS చైర్మన్ రాము గౌడ్,తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు, మండల వ్యవసాయ అధికారి వాహిని,దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్, దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్నా, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదు లింగారెడ్డి, సీనియర్ నాయకులు గురుపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పొన్నోటి బాలాజీ,యువజన నాయకులు,కొడుపుగంటి హరికృష్ణ,అనపర్తి వీరన్న,సంపత్, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..




**తొలి అక్షరం/కేసముద్రం నవంబర్ 8:** శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో ప్రజా నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి కార్యక్రమాని ఘనంగా జరిపారు ముఖ్య అతిథులుగా పాల్గొన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పాల్గొని నిర్వహించినఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, బండారు దయాకర్, మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న, డిసిసి ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల మురళి,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, మాజీ ఎంపీపీ మల్సూర్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిహెచ్ వసంతరావు, వోలం రమేష్, ఎండి అయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, రమణారెడ్డి, కాకి విజయ, మండల నాయకులు,జిల్లా నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజి వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, పాల్గొన్నారు.

## గిరిజన రైతు సమస్యలపై పరిష్కారానికై శక్తివంచన లేకుండా కృషి చేస్తా

- సేవాలాల్ రైతు సేన జిల్లా అధ్యక్షులుగా మూడు వీరన్న



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 8:** మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి తండాకు చెందిన మూడు వీరన్న ను సేవాలాల్ రైతు సేన జిల్లా అధ్యక్షులుగా నియమించారు శుక్రవారం సేవాలాల్ సేన జాతీయ కార్యనిర్వాక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ వారి చేతుల మీదుగా సేవాలాల్ రైతు సేన జిల్లా అధ్యక్షులుగా మూడు వీరన్న కు నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా సేవాలాల్ రైతు సేన జిల్లా అధ్యక్షులు మూడు వీరన్న మాట్లాడుతూ జిల్లాలో గిరిజన రైతు సమస్యలపై శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ నెహ్రూ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య బద్రు నాయక్ ఉపాధ్యక్షులు బానోత్ పృథ్వీరాజ్ రాథోడ్ సేవాలాల్ సేన క్రీడా సంఘం దారావత్ రామ్మూర్తి నాయక్ కిషన్ నాయక్ మహిళా సేన జిల్లా అధ్యక్షులు బానోత్ సుశీల బాయ్ మూడు కవితా బాయ్ తదితరులు పాల్గొన్నారు.


## దమ్మాయిగూడెం గ్రామంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 8:** తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ.శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నం రాజశేఖర్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వీరేల్లు రమేష్,బోడ పట్ల నరసయ్య రమణబోయిన నరసయ్య,షేకు షకీల్,వడ్డే బోయిన నరసయ్య,వీరన్న,మల్సూరు,రాము,కోండ్ర శ్రీను,నాగుల్ మీరా,యస్.రమేష్,నాగుల్ మీరా, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్,వంశీ, సందీప్, ఉదయ్, బాలాజీ,వడ్డెబోయిన నర్సయ్య, సత్యనారాయణ,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# పిండిప్రోలు తిప్పారెడ్డిగూడెం పాతర్లపాడు హైదర్ సాయి పేట సబ్ స్టేషన్‌లో విద్యుత్ అంతరాయం ఉన్నందున సహకరించగలరు

● విద్యుత్ శాఖ ఏఈ ఆర్ భాస్కరరావు



**తొలిఅక్షరం/తిరుమలాయపాలెం, నవంబర్ 8:** మండల పరిధిలోని పిండిప్రోలు తిప్పారెడ్డిగూడెం పాతర్లపాడు హైదర్ సాయి పేట గ్రామాల పరిధిలో ఉన్న సబ్ స్టేషన్ లో మరమ్మతులు ఉన్నందున శనివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉన్నందున ఆయా సబ్ స్టేషన్ లో పరిధిలో గ్రామాల్లో ప్రజలు సహకరించగలరని తిరుమలాయపాలెం విద్యుత్ శాఖ ఏఈ భాస్కరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పోటాపోటీగా.... సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్7:**తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పోటా పోటీగా శుక్రవారం కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. నెల్లికుదురు మండల కేంద్రంలో పార్టీ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోజిల్లా సీనియర్ నాయకులు మాజీ బ్లాక్ అధ్యక్షులునాయిని సత్యపాల్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మా రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి జెల్లవెంకటేష్,ఆధ్వర్యంలో నిర్వహించగా, స్థానిక విశ్రాంతి భవనంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎదళ్ల యాదవరెడ్డి,మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలోమండల నాయకుల కార్యకర్తలతో మిఠాయిలు పంచుకొని,కేక్ కట్ చేసిఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం ముఖ్య నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే ముందు భాగంలో నిలుపుతున్నారని,రాష్ట్రంలోని అన్ని వర్గాలను అభివృద్ధి పరచడానికి సామాజిక న్యాయమే ధ్యేయంగా కులగణ ను ఎంత సాహసపేతంగా నిర్ణయం తీసుకొని అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని, రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతునికోరుకుంటున్నమన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మద్ది రాజేష్, ఎఎంసి డైరెక్టర్లు జాగిరి యాకసాయిలు. భాస్కర్ నాయక్.రాస వెంకట్ రెడ్డి ,వలబోజువెంకటేశ్వర్లు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనెందర్, నరేందర్ రెడ్డి, పులి వెంకన్న, గంకిడి ఎల్లారెడ్డి.జిలకర యాలాద్రి, పెరుమాళ్ళ మల్లేశం, దాసరి ప్రకాష్,జంగా వంశీ,మాదరి ప్రశాంత్. గడ్డమిది వేణు,అనుమంతు,,వరిపెల్లి ఉప్పలయ్య.పెరుమాళ్ళ సమరం, బండారి మల్లయ్య,ధర్గయ్య. ఎల్ఐసి వెంకన్న, యాకయ్య, గణేష్. ముకేశ్.స్వామి.హెచ్చు మల్లేష్. సట్ల యాకయ్య ,గడ్డం కిరణ్ కుమార్,కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ హయాంలో విద్య, వైద్యానికి పెద్దపీట: మంత్రి పొంగులేటి

● ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన..

● తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి ● విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/ఖమ్మం, నవంబర్ 8:** నేలకొండపల్లి మండలం కేంద్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ... అన్ని రకాల మౌళిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సేవాలందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం ఆనంతనగర్ లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి, విద్యార్థినులతో మధ్యాహ్న భోజనం చేశారు. గురుకుల పాఠశాల/కళాశాలలో ఇంటర్ తరగతులను మంత్రి పరిశీలించారు. విద్యార్థినులతో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, భోజనం ఎలా ఉంది, వసతి, త్రాగునీరు, బోధన ఉపాధ్యాయులు సరిపోను ఉన్నది, తదితరాలు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు, భోజనం బాగున్నట్లు, మంత్రి ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నారని విద్యార్థినులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి పాఠశాల/కళాశాల కలియతిరిగి, ఇంకనూ చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ వద్దకు వెళ్లి, అన్నం, కూరలు పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందేట్లు చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. విద్యార్థులు కడుపునిండా భోజనం చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. భోజనం మెనూ ప్రకారం నాణ్యత తో అందించాలని మంత్రి అన్నారు. విద్యార్థినులతో మమేకమై, వారితో ముచ్చటిస్తూ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.క్రీడల కొరకు మైదానం చదును చేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రహారి గోడ ఎత్తు పెంచుటకు, బోర్ వేయుటకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అన్నారు. ఇంకనూ కావాల్సిన ఏ సౌకర్యాలయిన దృష్టికి తెస్తే, వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి అన్నారు.చదువు సమాజంలో ఉన్నత స్థానం కల్పిస్తుందని, ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతి, సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని, చదువుపై దృష్టి పెట్టి ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో

# అవమాన భారంతో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య..



**తొలి అక్షరం/నెల్లికుదురు,నవంబర్ 7:**అవమాన భారం బరించలేక వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్ర వారం నెల్లికుదురు మండలం మునిగల వీడు గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై చిర్ర రమేష్ బాబు వెల్లడించిన వివరాల ప్రకారం,మునిగలవీడు గ్రామానికి చెందిన దేశాబోయిన శ్రీశైలం వయసు( 42 )సం లు అనునతనిని గురువారం రోజున అదే గ్రామానికి చెందిన నాగబోయిన బాలరాజు, బాలరాజు భార్య తో శ్రీశైలం అక్రమ సంబంధం నేపథ్యంలో అతని కుటుంబ సభ్యులతో శ్రీశైలం ఇంటికి వచ్చి గొడవ పడి అందరు కలిసి చెప్పులు, చేతులతో కొట్టుకుంటూ దుర్భాషలాడి నువ్వు చచ్చి పో లేదంటే మేమే చంంపుతాం అని అవమాన పరచగా, ఆఅవమానం తో పొలం వద్దకు వెళ్లి వేప చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినట్లు, ఈ మేరకు శ్రీశైలం భార్య సునీత ఇచ్చిన పిర్యాదు తో బాలరాజు అతని కుటుంబ సభ్యుల మీద కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# చెస్ కాంపిటీషన్ పోటీలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని

● అభినందించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) నవంబర్ 08:** మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన వెన్నమాల నరేష్ కుమార్ రజిత దంపతుల కుమార్తె వన్నమాల దష్మిక అనే విద్యార్థిని ఇటీవల జరిగిన చెస్ కాంపిటీషన్ పోటీలో జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడంతో శుక్రవారం నేషనల్ హ్యూమాన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థిని దష్మీకను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబం నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక, మహబూబాబాద్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో హ్యూమాన్ రైట్స్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఉమేష్, రాష్ట్ర ట్రెజరర్ నవీన్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా సభ్యులు రామారాజు, వీరస్వామి, మహేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా జరిపిన డీసీసీబీ డైరెక్టర్



**తొలి అక్షరం/ఖమ్మం, నవంబర్ 8:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి55వ జన్మదిన వేడుకలను కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగాకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొని నినాదాలు చేస్తూ స్వీట్లు పంచుకునిబాణాసంచాకాల్చారు.మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంఏడు లక్షల కోట్ల అప్పుచేసి, తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చినప్పటికీ, 10 సంవత్సరాల పాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని, కుట్రలు చేసినప్పటికీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరిని ఏకం చేసి పార్టీని గెలిపించారని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాల ను విజయవంతంగా కేవలం 11 నెలల్లోనే అమలు చేసి తెలంగాణ ను ప్రగతివైపు నడిపిస్తూ ప్రతిపక్షాలకు చెమటలు పట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డికి దక్కింది అన్నారు.ఉన్నత విద్య చదివి కేవలం జడ్పిటిసి స్థాయి నుండి క్రమశిక్షణతో రాజకీయాలలో ఉన్నత స్థాయికి ఎదిగి ఈరోజు ముఖ్యమంత్రి కావడం చాలా గొప్ప విషయమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె ఫతే మహమ్మద్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర అంబడిపూడి సత్యం, మేకల మహేష్ బాబు, , గుగులోతు రవి, భూక్య నాగేంద్రబాబు పాడిబండ్ల ప్రసాదు, భుక్యా తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**తొలి అక్షరం/కోరుట్ల, నవంబర్ 8:** వన మహొత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ శుక్రవారం నేషనల్ హైవే రోడ్డులో డివైడర్ పై నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వా రా నీరు పట్టడం మరియు కుప్ సింగ్ కుంట పార్కులో గడ్డి కటింగ్ చేస్తుండగా పరిశీలించారు మరి యు 22వ వార్డులో పారిశుద్ధ్య ప నులను పర్యవేక్షించినారు అనం తరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి ముందర ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని నాటి న మొక్కలను ప్రతిరోజు నీరు పోసినచో ఆ చెట్టు పెద్దదై మనకు నీడని ఇస్తది మనకు కావలసినంత ఆక్సిజన్ ఇస్తాయని తెలిపినారు జగిత్యాల జిల్లాలోని మెట్ పల్లి మున్సిపాలిటీని పచ్చదనంగా తీర్చిదిద్దుతామని తెలిపినారు నేషనల్ హైవే డివైడర్లపై ఎప్పటి కప్పుడు గడ్డిని తొలగిస్తూ చెట్లను గుండ్రంగా కటింగ్ చేస్తూ సర్వ సుం దరంగా తీర్చి దిద్దుతున్నామని కుప్ సింగ్ కుంట పార్కులో గడ్డిని కటిం గ్ చేస్తూ మొక్కలను గుండ్రంగా కటింగ్ చేస్తున్నామని తెలిపినారు కుప్ సింగ్ కుంట పార్కులో వాకింగ్ చేయడానికి ఫుట్ పాత్ ఏర్పాటు చేయడం జరిగిందని కుబ్ సింగ్ కుంట పార్క్ ని ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు తెరిచి ఉండబ డున ని తెలిపినారు ప్రజలు వినియో గించుకోవాలని తెలిపినారు వార్డు లలో మురికి కాలువలు ఎప్పటి కప్పుడు శుభ్రం చేస్తూ పిచ్చి మొక్క లను గడ్డిని తొలగించాలని సిబ్బం దిని ఆదేశించినారు ప్రజలు మున్సి పల్ వాహనాలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని కోరినారు సీజనల్ వ్యాధులు రాకుండా అప్ర మత్తంగా ఉండాలని కోరినారు అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అ శోక్ నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ సంఘం నాయకులు



**తొలిఅక్షరం/నర్సంపేట, నవంబర్8:** పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాలులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామానికి చెందిన పసుపు సాంబయ్య కుమారుడు కృష్ణ నర్సంపేట పట్టణానికి చెందిన పుల్ల సతీష్ – రమ ల కూతురు వివాహానికి హాజరై నూతన నవ దంపతులను ఆశీర్వాదహించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు బొమ్మ శంకర్ గౌడ్,వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్,తీగల బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ దువ్వల ప్రవీణ్,మేకల సమ్మయ్య, మేకల రాజు,తిప్పని రాజయ్య, అమనగంటి రాజు,మోతుకూరి నరేష్,పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తొలిఅక్షరం/ఖమ్మం, నవంబర్ 8:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక అన్నం ఫౌండేషన్లో మానసిక వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగులు మీరా,తుంపరాల కృష్ణ మోహన్,నాళం సతీష్, యలనాటి కోటేశ్వరరావు తదితర నాయకులు కార్యకర్తలు.

# రైతన్న కోసం సంజయన్న పాద యాత్ర



**తొలిఅక్షరం/కోరుట్ల నవంబర్ 8:** ఈనెల 12 వ తారీకు రోజున రైత న్నకు బాసటగా నిలువడాని కోసం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ (రైతు కోసం రాష్ట్ర రాష్ట్ర చరిత్రలోనే పాదయాత్ర చేపట్టిన మొదటి ఎమ్మెల్యే ) చేపట్టిన కోరుట్ల నుండి జగిత్యాల వరకు పాదయాత్ర కార్యక్రమన్ని విజయ వంతం కోసం బీ ఆర్ ఎస్ శ్రేణులు రాఘవ పేటలో నిర్వహించిన సన్నాహక సమావేశంలోసంజయ్ కి మద్దతుగా నిలువాలని పాదయా త్రను విజయ వంతం చేయాలని రైతుల కోసం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేపట్టిన పాద యాత్రలో రైతులందరు స్వచ్ఛందంగా పాల్గొ ని విజయవంతం చేయగల రనికోరారు


# హమాలీ సంఘం ఆధ్వర్యంలో సీఎం పుట్టినరోజు వేడుకలు

**తొలిఅక్షరం/కోరుట్ల నవంబర్ 8:** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్లో హమాలి సంఘం కార్యాలయం వద్ద శుక్రవారం మెట్ పల్లి పట్టణ హమాలి సంఘం ఆధ్వర్యంలో సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి సీఎం పుట్టినరోజు సంబ రాలు ఘనంగా జరుపు కున్నారు.అమాలి సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి రాజయ్య ఉపాధ్యక్షులు మల్లయ్య కార్యదర్శి సురేష్ రాయ మల్లు కోశాధికారి నర్సింలు ములుగు రామచంద్రం గంగన్న శంకర్ రాజన్న బాలరాజ్ రమేష్ సంపత్ జక్కని నడిపి రాజం సాయిలు తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లిలో సదర్ ఉత్సవాలు...


**తొలిఅక్షరం/పెద్దపల్లి:** పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద 10న సాయంత్రం 04:00 గంటలకు ఘనంగా సదర్ ఉత్సావం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత యాదవ యువజన సంఘం మంథని డివిజన్ అధ్యక్షులు గిరవేన ప్రవీణ్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.యాదవుల గొప్పతనాన్ని, వ్యక్తిత్వాన్ని, సంస్కృతిని,ప్రతిబింబించే సదర్ ఉత్సవాల సందర్భంగా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా యాదవ సంఘం నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి తరలివచ్చి విజయవంతం చేయగలరని అఖిల భారత యాదవ యువజన సంఘం మంథని డివిజన్ అధ్యక్షులు గిరవేన ప్రవీణ్ యాదవ్ కోరారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు సన్మానం



**తొలిఅక్షరం/రామడుగు, నవంబర్ 8 :** రామడుగు మండల మోడల్ స్కూల్ కి ఇటీవల నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి భారత రాజ్యాంగ పుస్తకం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్పి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తూరి రాజయ్య ,నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవ చొప్పదండి నియోజక వర్గ అధ్యక్షులు, జెట్టిపెల్లి అనీల్ కుమార్ రామడుగు మండల మాలమహానాడు సంఘం అధ్యక్షులు పల్లాటి చెంద్రయ్య. కరాటే కోచ్ క్యాసా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్



**తొలిఅక్షరం/సీరోలు నవంబర్ 8 :** మండలం కోత్తూరు (సి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చిప్పరపల్లి వీరేష్ మేన కోడలు పుట్టిన రోజు వేడుకలు కురవి మండల కేంద్రము లో ఓం పంక్షన్ హల్ లో జరగగా హాజరైన ప్రభుత్వ విప్.డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ వారి వెంట సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు.. కురవి మండల యూత్ నాయకులు కోర్ని అనిల్.నర్సింహులపేట మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రూనాయక్.తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా పేట గ్రామంలో సిసి కెమెరాలు అవగాహన



**తొలిఅక్షరం/టేకుమట్ల, నవంబర్ 8 :** టేకుమట్లలోని ద్వారక పేట గ్రామంలో ఎస్సై గోగికారి ప్రసాద్ ఆదేశాల మేరకు సిసి కెమెరాలు అవేర్నెస్ ప్రోగ్రాం గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించడం జరిగింది గ్రామంలో సిసి కెమెరాలు ఉండడం వల్ల నిజాలు నిర్ధారణకు వస్తాయి దొంగతనాలు వెలుగులోకి వస్తాయి ప్రతి సమస్యకు పరిష్కారం మార్గంగా ఈ సిసి కెమెరా లు ఉంటాయి కాబట్టి గ్రామంలో ప్రతి ఒక్కరు వీటి పట్ల అవగా హన కలిగి ఉండాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గన్నేరువరంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**తొలిఅక్షరం/కరీంనగర్ ,నవంబర్ 08:** కరీంనగర్ జిల్లా: గన్నేరువరంమండలకేంద్రంలో తెలంగాణ ముఖ్యంమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలం అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి కేకు కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసి అనంతరం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యంమంత్రి రేవంత్ రెడ్డి ఆయురా ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో తెలంగాణ ప్రజలుకు మరింత సేవ చేయాలి అని కోరారు. అనంతరం ఖాసీంపేట గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొజ్జ తిరుపతి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాతంగి అనిల్,నల్ల చంద్ర రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పర్తి పరిపూర్ణ చారి ,కొలుపుల రవి, నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, మైసంపల్లి తిరుపతి, బుర్ర మల్లేశం గౌడ్,నక్క దామోదర్, బద్దం సంపత్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి,బద్దం కరుణాకర్ రెడ్డి,ముత్తయ్య పరిపూర్ణ చారి, మహేందర్, పరుశరాములు,మనోహర్,కిషన్, వేంకటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## తీగల గుట్టపల్లిలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సుడా చైర్మన్...



**తొలిఅక్షరం/కరీంనగర్, నవంబర్ 08 :** నగరంలోని ఒకటవ డివిజన్ పరిధిలోని తీగలగుట్టపల్లిలో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రైతులతో కలిసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేలా చూస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఐకెపి నిర్వాహకులను కోరారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

- విలక్షణ వ్యక్తిత్వం రేవంత్ రెడ్డి సొంతం
- కేసీఆర్ మెడలు వంచిన మొనగాడు
- రాజకీయాల్లో ఎదిగిన తీరు యువతకు ఆదర్శం
- అల్గునూర్ చౌరస్తాలో సీఎం జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి...



**తొలిఅక్షరం/అల్గునూరు, నవంబర్ 08 :** ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ పై పోరాటం చేసి మెడలు వంచిన మొనగాడు రేవంత్ రెడ్డి అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం అల్గునూర్ చౌరస్తాలో మానకొండూర్ నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి ఎమ్మెల్యే భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నిర్బంధ పాలన కొనసాగించారని, అలాంటి దుష్ట పాలనకు చరమ గీతం పాడించిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాజకీయాల్లో ఎదురైన ఎన్నో సవాళ్లను తనకున్న శక్తి సామర్థ్యాలతో ఎదుర్కొన్నారని, కేసుల ఏ మాత్రం బెదరకుండా ధైర్యంతో ప్రత్యర్థులను మట్టికరిపించి ఏకంగా రాష్ట్రానికే ముఖ్యమంత్రి అయ్యారని డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు. రేవంత్ రెడ్డి విలక్షణమైన వ్యక్తిత్వం గల యువ నాయకుడని, చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా రేవంత్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. సమస్యల పట్ల పరిపూర్ణమైన అవగాహన ఉందని, తెలియని విషయాన్ని తెలుసుకోవాలన్న జిజ్ఞాస ఆయనలో మెండుగా ఉంటుందని, వివిధ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని చూడకుండా, తడబాటు లేకుండా చెప్పగలగడం అబ్బురపరుస్తోందని, ఇది రేవంత్ రెడ్డికే సొంతమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కితాబునిచ్చారు.ముఖ్యమంత్రి అయ్యాక జరుపుకుంటున్న తొలి పుట్టిన రోజు సందర్భంగా రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ కో-ఆర్డినేటర్ పెట్టం నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, పార్టీ నాయకులు చెన్నబోయిన రవి, కె.మల్లేశం, రమేశ్, శ్రీకాంత్, బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, పోలు రాము, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, మాచర్ల అంజయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మార్క నర్సయ్య, ఆశిక్ పాషా, రజాక్ అబ్దుల్, ఎండీ హసన్, టి.శ్రీనివాస్, ఎ.కుమార్. జి.తిరుపతి, రాయమల్లు తిదితరులు పాల్గొన్నారు.మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామంలోని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వ్యవసాయ క్షేత్రంలోని ఓ మడిలో వరినారుతో రేవంత్ రెడ్డి ముఖచిత్రం రూపొందించిన రూపకర్తలు చందు, అజయ్ లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.

## కురవిలో ముఖ్యమంత్రి జన్మదినోత్సవ వేడుకలు

- కురవి మండలం అధ్యక్షులు ఎన్ రంజేంద్ర కుమార్
- మాజీ జడ్పిటిసి బండి వెంకట్ రెడ్డి



**తొలిఅక్షరం/కురవి, నవంబర్ 08:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది . ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటం వద్ద కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనముగా నిర్వహించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు బాణాసంచ కాల్చి ముఖ్యమంత్రికి జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఈ జన్మ దిన వేడుకలలో కురవి మండల అధ్యక్షులు కేకు కట్ చేసి ముఖ్యమంత్రికి మండల పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురవి పట్టణ అధ్యక్షులు ఎన్ రాజేంద్ర కుమార్ తో పాటు మాజీ జెడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోమవారం నాటి ప్రజావాణి రద్దు

**తొలిఅక్షరం/హనుమకొండ,నవంబర్ 8 :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం (11/11/2024) నాడు జరగనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రోజున హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించే కార్యక్రమం లో ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం పాల్గొంటున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం తదుపరి సోమవారం యధావిధిగా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జరుగుతుందని, కావున జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసిన రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి...

- భూబకాసురుల చెర నుంచి తెలంగాణను కాపాడిన రథసారథి
- నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..





**తొలిఅక్షరం/కరీంనగర్, నవంబర్ 08:** తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలుగా రాత్రి పగలు తేడా లేకుండా దోపిడీకి గురిచేసి ప్రజలను ఇబ్బందుల పాలు చేసిన బిఆర్ఎస్ రాక్షస పాలనను అంతమొందించిన దేశాలు రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన రాబోయే 30 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పాలిస్తూ ఎలాంటి ఆటంకాలు ఎదురుగాకుండా ఉండాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా తీగలగుట్టపల్లిలో రైతులతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నరేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ చౌక్ లో నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన మహోత్సవంలో పాల్గొని కేక్ కోసి సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని సుప్రసిద్ధ కరీముల్లా ఖాద్రి రహమతుల్లా అలిహి దర్గాలో ప్రార్థన నిర్వహించారు. నగర కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొన్న నగర కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలకు అభినందనలు తెలిపారు. లాంగ్ లీవ్ రేవంతన్న.. జిందాబాద్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు అభినందనీయమన్నారు టిఆర్ఎస్ అవినీతి పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేసిన ఘనత రాష్ట్ర కాంగ్రెస్ రథసారథిగా రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ కార్యకర్తలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజలకు అధికారులకు సమన్వయకర్తలుగా సేవలందించాలన్నారు.

## చేప పిల్లల పెంపకంతో మత్స్యకారులకు లబ్ధి: కవ్వంపల్లి



**తొలిఅక్షరం/మానకొండూర్, నవంబర్ 08 :** మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్రం ప్రభుత్వం చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపకం చేపడుతోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లో శుక్రవారం ఆయన జిల్లా మత్స్య శాఖ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా ఉచితంగా చేప పిల్లల పంపిణి చేపట్టిందన్నారు. ప్రస్తుతం ఈ రిజర్వాయర్ లోకి 80 నుంచి 100 మిల్లీ మీటర్ల పొడవు గల చేప పిల్లలను వదిలినట్టు తెలిపారు. గంగపుత్రులు, ముదిరాజులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా మత్స్యకారుల కుటుంబాలు లబ్ధిపొందాలని కోరారు. మత్స్య రంగంపై ఆధారపడి ఉన్నవారికి అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్, మండల పార్టీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, పార్టీ నాయకులు గుడిసె అయిలయ్య యాదవ్, పాశం రాజేందర్ రెడ్డి, పసుల వెంకటి, ఎలగందుల ప్రసాద్, రజనీకాంత్, అంతగిరి, గోపాల్, కరుణాకర్ రెడ్డి, జమాల్, నరేశ్ తోపాటు మత్స్యశాఖ అధికారులు,మత్స్యకారులు తదితరులు ఉన్నారు.

## తొర్రూరు టిజిఎస్ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో మహిళలకు అదనపు వాష్ రూమ్ ఏర్పాటు

- పై అధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నామంటున్న డిఎం పద్మావతి
- స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) నవంబర్ 08:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన అనంతరం మహిళలకు టీజీఎస్ ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెలుపొందిన మూడు రోజులలోనే ఏర్పాటు చేశారు. తోరూర్ ఆర్టీసీ బస్టాండ్ లో మహిళా ప్రయాణికులు సంఖ్య పెరిగిపోవడంతో బస్టాండ్ పూర్తిగా మహిళలతో కిటకిటలాడుతుంది. గతంలో బస్టాండ్ లో ఉన్న సౌకర్యాలు సరిపోవటం లేదని మహిళలు వాష్ రూమ్ కి వెళ్లే వారి సంఖ్య పెరిగిపోవడంతో అనేక అవస్థలు పడుతున్నామని కొందరు మహిళలు తొర్రూర్ డిపో మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయాన్ని పై అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. రోజురోజుకు మహిళల సంఖ్య పెరిగి పోవడంతో గతంలో ఉన్న వాష్ రూములు సరిపోకపోవడంతో మహిళలకు అదనంగా మరో వాష్ రూమ్ లో ఏర్పాటు చేస్తున్నామని అధికారులు సర్వే చేయడం పూర్తయిందని డిఎం తెలిపారు.



# తెలంగాణ రాష్ట్రంలో నేత కానీ కులస్థుల ఉనికి ప్రమాదంలో ఉంది

**- నేతకాని కులస్తులకు గడ్డం వివేకానంద బహిరంగ క్షమాపణలు చెప్పాలి**

**- తెలంగాణ నేతకానీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం మారుతి నేత డిమాండ్**



**తొలిఅక్షరం/కరీంనగర్,నవంబర్ 08:** తెలంగాణ రాష్ట్ర నేతకాణి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం మారుతి నేత ఆద్వర్యంలో కరీంనగర్ ప్రెస్ భవన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 05 వ తేదీ హమారా హైదారాబాద్/వి 6 ఛానల్ లో నెతకాని కులాన్ని మాల నేతకానిగా మార్పు చేయాలని గడ్డం వివేకానంద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలియచేస్తను అని వి.6 టీ వీ చానెల్ లో స్క్రోలింగ్ లోప్రసారం ఐనది మేము దానిని చూసాము కావున మీరు మాట్లాడిన మాటలు వెనుకకు తీసుకొని మా నేతకాని కులానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి . పెద్దపల్లి పార్లమెంటు సభ్యునిగా మీ తండ్రి గడ్డం వెంకటస్వామిని ఎన్నోసార్లు ఓట్లు వేసి గెలిపించాము,మొన్న డిసెంబర్ లో జరిగిన చెన్నూర్ ఎం ఎల్ ఏ గా నిన్ను, మి సోదరుడు గడ్డం వినోద్ ను బెల్లంపెల్లి ఎం ఎల్ ఏ గా మీ కుమారుడు గడ్డం వంశి ని ఎం పీ గా ఎన్నుకోవడం లో మా నేత కానీ కులస్థుల ఓట్ల భాగస్వామ్యం ఉంది ఒకరకంగా చెప్పాలంటే మి కుటుంబం మా నేత కానీ కులానికి రుణ పడి ఉంది. ఈ విషయాన్ని మర్చిపోయి మీరు నేత కానీ కులాన్ని మాల నేతకానీ గా మార్చాలని మాట్లాడడం విడ్డూరంగా ఉంది.1/70 యాక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి చట్ట సవరణ చేసి తెలంగాణా లో గోదావరి పరి వాహక ప్రాంతాలలో నివసించే నేతకని కులస్తులకు భూమి పై హక్కులు కల్పించే విధంగా ప్రయత్నాలు చేయండి.నేతకానీ కులం నేత కాని కులంగానే ఉండాలని మీడియా ద్వారా గౌ:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియచేస్తున్నం.పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నేత కాని కులస్తులు ఎక్కువ మంది ఉన్నారని వారికి ఒక ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన విషయం మీరు మార్చి పోయారు.మనిషికి వివేకం ఎక్కువైతే ఇతర కులస్తులు భిన్నంగా కనిపిస్తారని మీ మాటలు విన్న తరువాత తెలిసింది.ఎస్ సి నేత కాని కులాన్ని కించ పరిచే విధంగా మాట్లాడిన మీరు బహిరంగ క్షమాపణ చెప్పి మీడియా ద్వారా నేత కాని కులాన్ని నేత కాని కూలంగానే ప్రభుత్వ గెజిట్ లో నమోదు చేసే విధంగా సూచరించి అధికారులకు ఉత్తర్వులు జారీ చేయించాలని కోరుకుంటున్నాము.మా కులం ఉనికి కి భంగం కలిగించిన మా కులం అస్తిత్వాన్ని దెబ్బ తీయాలని ఎవరు ప్రయత్నించిన మా నేత కాని కులస్థుల బలమేమిటో చూపిస్తాం.తెలంగాణా రాష్ట్ర సాధనలో మేము భాగస్వామ్యం అని గుర్తించాలని ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాము.మా నేత కాని కులస్తులు ఏ ఇతర కులాలకు వ్యతిరేకం కాదు. మమ్మల్ని అవమాన పరిచిన మా ఉనికికి భంగం కలిగించిన మమ్ములను దెబ్బ తీయాలని ఎవరు ప్రయత్నించిన తెలంగాణాలో మతో ఉద్యమం మదలవుతుంది అని అన్నారు.మాకు రాజ్యాంగం ప్రకారం రావలసిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతం.చట్ట ప్రకారం గౌరవ న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ముందుకు పోవడానికి వెనుకాడబోమని అన్నారు.ఈ సమావేశంలో బి ఆంజనేయులు. జి సంపత్, బాలకిషన్,లక్ష్మణ్,చొక్కయ్య,చంద్రయ్య,దుర్గం మహేష్,జేడి కనకయ్య మొదలైన వారు పాల్గొన్నారు

# కేజీవిపి బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీ.డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**తొలిఅక్షరం/హసంకొండ,నవంబర్ 8:** వెలేరు మండలం, గోళ్ల కిష్టం పల్లి గ్రామంలో రూ. 3 కోట్ల 25 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న కేజీబీవీ బాలికల జూనియర్? కళాశాలను నూతన భవన నిర్మాణానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియ శ్రీహరి శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ ఎమ్మెల్యే లను ముందుగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా బోధనలోనూ, వసతులను కల్పించడంలోనూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా కేజీబీవీ పాఠశాలలను నిర్వహిస్తుందని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో మొదట కేవలం పదో తరగతి వరకు బోధన ప్రారంభించగా.. ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు గతంలో విద్యాశాఖ మంత్రిగా ఉన్నపుడు బాలికల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని కేజీబీవీలను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయాలనే కృషి ఫలించిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న నాలుగు వేల కేజీబీవీలు ను అప్ గ్రేడ్ జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, భోజనం వసతి, తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నందున కేజీబీవీ గురుకుల విద్యాలయంలో ప్రతి సంవత్సరం పిల్లల తల్లిదండ్రులు వీటిలో చేర్పించేందుకు మక్కువ చూపుతున్నారని పేర్కొన్నారు. పే బ్యాక్ టు సొసైటీ విధానాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కలిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం ఎంపీ విద్యార్థినులతో ముచ్చటించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..బాలికల విద్యకు ప్రాధాన్యం ఇస్తూ కేజీబీవి లను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు స్పష్టం చేసారు. కార్పొరేటుకు దీటుగా గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యను అందిస్తున్నామని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలన్నారు. ప్రస్తుత కేజీబీవీ కళాశాలను ఏడాదిలోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కళాశాలకు అవసరమైన ప్రాంగణ గోడలకు నిధులు మంజూరు ఇస్తామని, త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. కేజీబీవీ చుట్టూ ఆకతాయిలు లేకుండా చూడాలని పోలీసులు అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జాగ్రత్తగా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఇఓ వాసంతి, ఆర్డిఓ రమేష్ రాథోడ్, ఈ ఈ నరేందర్ రెడ్డి, DE రవీందర్, మరియు ఎమ్మార్వో, ఎంపీడీవో ఎంఈఓ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య

**తొలిఅక్షరం/హనుమకొండ,నవంబర్ 8:** వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా వేలేరు మండలానికి చెందిన 27మంది లబ్ధిదారులకు 27 లక్షల 3వెయ్యి రూ. 132రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 8 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 3లక్షల 38 వేల 500 రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మం సాగర్ మండల కేంద్రంనికి చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ. 62 లక్షల 7వెయ్యిల 192 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 32 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 27లక్షల 3 వేల 132 రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగాసీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రం పైన ఏడు లక్షల కోట్ల అప్పు ఉండి, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నప్పటికీ పేద ప్రజలకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. రాజకీయలకు అతీతంగా నిరుపేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డులను అందించ బోతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించడమే నా లక్ష్యం అన్నారు. అధికారులు ఎవరైనా ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తే నా దృష్టికి తీసుకు రావాలని, వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి సంక్షేమ పథకాలు పేదలకు వరమని, పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, వడ్డీలు చెల్లించలేని పరిస్థితి నెల కొందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభు త్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థి కాసారపు వైష్ణవి

**తొలిఅక్షరం/రామడుగు, నవంబర్ 8 :** రామడుగు మండలం గోపాల్ రావు పేట అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన కే. వైష్ణవి 9వ తరగతి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనది గత అక్టోబర్ నెల గోదావరిఖని లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే పోటీలో అండర్ 17 విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనది త్వరలో పెద్దపెల్లి జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనబోతుంది ఈ సందర్భంగా విద్యార్థినిని విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి



నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నీట్‌లో టెక్నోజియాన్ ఉత్సవాలు



**తొలిఅక్షరం/హనుమకొండ,నవంబర్ 8:** వరంగల్ ఎన్ఐటి మూడు రోజుల జాతీయ సాంకేతిక ఉత్సవాలు టెక్నోజియాన్ ను అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో హైదరాబాద్ సి ఎస్ ఆర్ ఐ ఐ సి టి విశిష్ట శాస్త్రవేత్త డా. ఎన్. వి. చౌదరి ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్యఅతిథి డా.ఎన్.వి.చౌదరి మాట్లాడుతూ.. విద్యార్థులు, డిపార్ట్‌మెంట్లు, క్లబ్‌ల నుండి కార్యకలాపాలను ఒకచోట చేర్చడానికి కృషి చేశారని అన్నారు. టెక్నోజియాన్ లో పాల్గొనేవారికి గొప్ప అభ్యాస అనుభవాన్ని ఆకాంక్షించారు. విజ్ఞానాన్ని, నెట్‌వర్క్‌ను పరస్పరం మార్పిడి చేసుకోవడానికి ఇటువంటి సాంకేతిక కార్యక్రమాలు గొప్ప వేదికన్నారు. పాల్గొనేవారు టెక్నోజీయాన్ అనుభవాలు వారిని వారి డొమైన్‌లో మరింత బలపరుస్తాయని, వారి కెరీర్ అవకాశాలను మెరుగుపరచడంలో సహాయపడతాయని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి దీన్ని ఒక లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్‌గా తీసుకుని ఈవెంట్‌లలో పాల్గొనాలని, దేశానికి చెందిన సమస్యలకు పరిష్కారాలను అందించాల్సిన అవసరం ఉందని డాక్టర్ చౌదరి అన్నారు. టెక్నికల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హరిప్రసాద్ రెడ్డి టెక్నోజియాన్ గురించి వివరించారు. ఈ సంవత్సరం టెక్నోజియాన్ కు 50 కంటే ఎక్కువ ఈవెంట్‌లు నిర్వహించాలని ప్లాన్ చేశారని, డిపార్ట్‌మెంట్ సొసైటీలు, క్లబ్‌ల ద్వారా ఈవెంట్‌లు నిర్వహించబడతాయన్నారు. రెండు రోజుల్లో సాంకేతిక ప్రదర్శనలు, అతిథి ఉపన్యాసాలు, రోబోటిక్స్ క్లబ్ ఈవెంట్ ఉంటాయన్నారు. సవాలుగా ఉన్న ఇంజినీరింగ్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యార్థులకు శుక్రవారం రాత్రి నుంచి 48 గంటల హ్యాకథాన్ నిర్వహిస్తున్నట్లు స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య తెలిపారు. విద్యార్థి సమన్వయకర్త శ్రీ, ఇషాన్, డాక్టర్ బి. శ్రీనివాస్, డాక్టర్ మురళీధర్ పాల్గొన్నా రు. టెక్నోజియాన్ ఈ ఎడిషన్ కోసం 50 కంటే ఎక్కువ ఈవెంట్‌లు ప్లాన్ చేయబడ్డాన్నారు. శనివారం మ్యాథమెటికల్ సొసైటీ నిర్వహించే డేటా సైన్స్‌పై పాల్గొనేవారి జ్ఞానాన్ని పరీక్షించడానికి డేటా సైన్స్ క్వెస్ట్. ఫోటోగ్రఫీ క్లబ్ రీక్రియేటింగ్ ది మూమెంట్ అనే ఈవెంట్‌ను నిర్వహిస్తోందని, క్విజ్ క్లబ్ సికా డా, కె బి సి ఈవెంట్‌లను నిర్వహిస్తోందని, నైపుణ్యాల ఆధారం గా విజేతగా ప్రకటించబడతారని తెలిపారు. శనివారం పాల్గొనే విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖ గణిత ఉపాధ్యాయుడు, మ్యా థ్‌స్కేర్ వ్యవస్థాపకుడు డా. గజేంద్ర పురోహిత్, తథాస్తు వ్యవస్థ కురాలు, మాజీఐఎఎస్ అధికారి, డా. తనూ జైన్ ప్రసంగిస్తారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్, ఖాజీపేట మండల అధ్యక్షుడు సారంపెల్లి శ్రీనివాస్ రెడ్డి**



**తొలిఅక్షరం/హనుమకొండ,నవంబర్ 8:** వర్ధన్నపేట ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు, 45 డివిజన్, రాంపేట జంక్షన్ పాయింట్ వద్ద రాంపేట గ్రామ శాఖ అధ్యక్షులు దాడబోయిన రాజు ఆధ్వర్యంలో 45 డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో ప్రియతమ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్, ఖాజీపేట మండల అధ్యక్షుడు సారం పెల్లి శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి, కేక్ కట్ చేసి అనంతరం రాంపేట ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే రాంపేట ప్రాథమిక వైద్య కేంద్రం లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాజీపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి ప్రదాత సీఎం రేవంత్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపె డుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారన్నారు.45వ డివిజన్ అధ్యక్షుడు సట్ల సదానందం, ఐరబోయిన రాజు యాదవ్, యూత్ అధ్యక్షుడు నక్కల రాజు యాదవ్, రాంపేట గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు దాడబోయిన కొమురయ్య, దాడబోయిన వేణు, నార్లగిరి వెంకటరాజం, నక్కల కొమురయ్య, మహిళా సభ్యులు నాయిని కోమల, నల్ల జ్యోత్స్న, వంగపండ్ల లింగన్న, దాసరి బిక్షపతి, ఐరబోయిన స్వామి యాదవ్, తరాలపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు జవ్వాజి రమేష్, దాసరి కార్తీక్ యాదవ్,డేవిడ్, చంద్రుడు, కుమ్మరిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు రవి, సాంబయ్య,మాజీ సర్పంచ్ చిల్పూర్ భాస్కర్, సాంబయ్య, అయోధ్య పురం మాజీ సర్పంచ్ యాదగిరి ,బస్కి సాంబరాజు, రజనీకర రెడ్డి, 45 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.